www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

## 'అనంత'కు కృతజ్ఞతలు తెలిపిన ఎస్. సత్యనారాయణ



**అనంతపురం,జూన్03.అక్షర టైమ్స్:** వైయస్సార్సీపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన నారాయణపురం కు చెందిన సత్యనారాయణ పలువురు నాయకులతో కలిసి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు. సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను గురించి ప్రజలకు వివరించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జగన్మోహన్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి రామసుబ్బారెడ్డి, ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, ఆలుమూరు శ్రీనివాస్ రెడ్డి, మల్లెల వేణుగోపాల్, బళ్లారి లక్ష్మీనారాయణ, జాఫర్, పసుపులేటి రవి, సుబ్బారెడ్డి, లింగారెడ్డి, గుజ్జల సురేష్, అమర్నాథ్ రెడ్డి, సుధాకర్, మహమ్మద్, చిన్న బాబయ్య, సూర్యనారాయణ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నాగార్జున, సాకే అశోక్ కుమార్, నరేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ను ఆవిష్కరించిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి







**గుంతకల్,జూన్03.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి మాట్లాడుతూ., మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు గడిచిన రెండేళ్లలో వెన్నుపోటుతెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయకపోగా,ప్రజలకు వెన్నుపోటు పొడిచిన వైఖరిపై ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తూవివరిస్తూ,పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పిలుపుతో "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమంలో భాగంగా ఈరోజు గుంతకల్ నియోజకవర్గం లో వైవీర్ క్యాంప్ కార్యాలయంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి చేతుల మీదుగా పోస్టర్,బుక్లెట్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుంతకల్ మండల,పట్టణ అధ్యక్షులు వార్డ్ మాజీ కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జిలు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టి అనుబంధ విభాగల నియోజకవర్గ అధ్యక్షులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్న 12చెరువులకు నీరివ్వండి సీఎం చంద్రబాబు తో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్,జూన్03.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను సచివాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి గుంతకల్ నియోజకవర్గంలో ఉన్న 12 చెరువులకు నీరు అందించాలని తద్వారా గుంతకల్ నియోజకవర్గం లో ఉన్న రైతన్నలకు అండగా నిలిచి పంటలు బాగా పండించడానికి సహాయ సహకారాలు అలాగే రైతులు సంతోషంగా ఉంటారని చెప్పారు రైతులు బాగుంటే అందరం బాగుంటాం అందుకని నీరు అందించాలని కోరిన గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కోరడం జరిగింది.అలాగే నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసి వినతి పత్రం అందించడం జరిగింది,,అనంతరం మహానాడు సందర్భంగా ఐదు లక్షల రూపాయలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఏబిఆర్-హంద్రీనీవా కాల్వలను అనుసంధానం చేయండి

- ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మలకు పరిటాల శ్రీరామ్,ఎంపీ పార్థసారథి విజ్ఞప్తి
- మంత్రులు నిమ్మల, బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన శ్రీరామ్, పార్థసారథి
- జిల్లేడుబండ ప్రాజెక్టులో మార్పులు, వంతెనల నిర్మాణాలపై వినతులు





**ధర్మవరం,జూన్03.అక్షర టైమ్స్:** పీఏబీఆర్ కుడి కాలువ-హంద్రీనీవా కాలువలను అనుసంధానం చేసి ధర్మవరం నియోజకవర్గంలో నీటి సమస్యలను తీర్చాలని టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిశారు. ఎస్ఐఆర్ సమావేశంలో భాగంగా విజయవాడకు వెళ్లిన శ్రీరామ్ బుధవారం రోజు హిందూపురం ఎంపీ పార్థసారథితో కలిసి.. మంత్రి నిమ్మలతో భేటి అయ్యారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల రైతాంగానికి సాగు, తాగునీటి భద్రత కల్పించాల్సిన అవసరం గురించి వివరించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత కారణంగా పీఏబీఆర్ కెనాల్ పరిధిలోని చెరువులు పూర్తిస్థాయిలో నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కాలువ ద్వారా రెండు జిల్లాల్లో 49 మైనర్ ఇరిగేషన్ చెరువులకు నీరు అందించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ ద్వారా వస్తున్న నీరు సరిపోవటం లేదని అందుకే హంద్రీనీవా కాలువ ద్వారా అనుసంధానం చేస్తే ఈ చెరువులకు పూర్తిస్థాయిలో నీరు అందించవచ్చన్నారు. 150 క్యూసెక్కుల నీటిని 70 రోజులపాటు విడుదల చేసే విధంగా 0.90 టీఎంసీ నీటి కేటాయింపు అవసరం ఉందని ఈ లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.4.50 కోట్ల వ్యయం అవసరమవుతుందన్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగకరమైన హంద్రీనీవా ఫేజ్--2లో జిల్లేడు బండ రిజర్వాయర్ ప్రాజెక్టుకు సంబంధించిన మార్పులు చేయాల్సిన అవసరం గురించి కూడా శ్రీరామ్ మంత్రి నిమ్మలకు వివరించారు. ప్రస్తుతం ప్రతిపాదిత 2.41 టీఎంసీల సామర్థ్యం కారణంగా భారీ స్థాయిలో వ్యవసాయ భూములు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని రైతులు, భూ యజమానులు ఆందోళనలో ఉన్నారన్నారు. రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.0 నుంచి 1.5 టీఎంసీల మధ్య లేదా సాంకేతికంగా అనుకూలమైన స్థాయికి మార్చే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ప్రాజెక్టు ప్రయోజనాలు కొనసాగుతూనే భూముల ముంపు, నిర్వాసితుల సంఖ్య గణనీయంగా తగ్గేలా ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని కోరారు. మరోవైపు రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కూడా శ్రీరామ్, ఎంపీ పార్థసారథి కలిశారు. ధర్మవరం నియోజకవర్గంలో రహదారి, వంతెనల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్మవరం -- ఎన్.హెచ్ 42 రహదారిపై దెబ్బతిన్న కాజ్‌వేకు అత్యవసర మరమ్మతులు చేపట్టాలని కోరారు. కాజ్‌వే పక్కనున్న చెక్‌డ్యామ్ ప్రతి వర్షాకాలంలో పొంగిపొర్లడం వల్ల కొన్ని రోజుల పాటు రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. గుట్టకిందపల్లి, గూడ్స్‌షెడ్ కొట్టాల, గొట్లూరు, సుబ్బారావుపేట, సంగమేశ్వరం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అందుకే ఇక్కడ కాజ్ వేకి మరమ్మతులు చాలా అవసరం అని.. ఇందు కోసం రూ.90 లక్షలు మంజూరు చేయాలన్నారు. ధర్మవరం--ధర్మపురి రహదారిలో గంగమ్మగుడి సమీపంలో చిత్రావతి నదిపై ఉన్న లో-లెవల్ కాజ్‌వే స్థానంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ధర్మపురి, మల్లాకాలువ, దర్శనమల, వెంకటతిమ్మాపురం, రావులచెరువు, నేలకోట, నేలకోట తండా, ఏలుకుంట్ల గ్రామ పంచాయతీల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.30 కోట్లు అవసరం ఉంటుందని వివరించారు. శ్రీరామ్ ఇచ్చిన విజ్ఞప్తులపై మంత్రులు రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ అంశాలను కచ్చితంగా పరిశీలించి.. తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**ఆత్మకూరు,జూన్03.అక్షర టైమ్స్:** ఆత్మకూరు మండలం, తోపుదుర్తి గ్రామంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మరియు పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

## పుస్తకాల దందాపై విద్యార్థి సంఘాల హెచ్చరిక

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తీవ్రతరం : శేషం మహేంద్ర
- కొత్తచెరువు నారాయణ పాఠశాల బుక్‌రూమ్ సీజ్
- జిల్లావ్యాప్తంగా కార్పొరేట్ స్కూళ్లపై ఆందోళనలకు సిద్ధం
- ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలు'
- ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ మండిపాటు







**కదిరి,జూన్03.అక్షర టైమ్స్:** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలల ఆవరణలోనే పుస్తకాలు, యూనిఫాంలు, షూల విక్రయాలకు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలంలోని నారాయణ పాఠశాలలో పుస్తకాల గదిని (బుక్‌రూమ్) ఎంఈఓ అధికారులు సీజ్ చేయడం ఈ వ్యవహారానికి నిదర్శనమని పేర్కొన్నాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలను బేఖాతరు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫాంలు, షూలు విక్రయిస్తూ వాటిని తప్పనిసరిగా తమ వద్దే కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం అన్యాయమన్నారు. మార్కెట్లో తక్కువ ధరలకు, నాణ్యమైన వస్తువులు అందుబాటులో ఉన్నప్పటికీ తల్లిదండ్రులకు ఎంపిక స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారని విమర్శించారు. విద్య అనేది సేవా రంగం కావాల్సి ఉండగా, కొందరు యాజమాన్యాలు దానిని వ్యాపారంగా మార్చి ధనార్జనే ప్రధాన లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. పాఠశాలల ఆవరణలో పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర వస్తువుల విక్రయాలపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి నిబంధనలను ఉల్లంఘిస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ దందాకు అడ్డుకట్ట వేయాలి. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతాం" అని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు దాము, గిరిధర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదు అని నామాల నాగార్జున తెలిపారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలి

- 26వ వార్డు టీడీపీ సమావేశంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ పిలుపు



**కదిరి,జూన్03.అక్షర టైమ్స్:** తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా కదిరి పట్టణంలోని 26వ యూనిట్ పరిధిలో బుధవారం పార్టీ సమావేశం నిర్వహించారు. కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీ విస్తరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, ప్రజా సమస్యల పరిష్కారం, రానున్న పార్టీ కార్యక్రమాల విజయవంత నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులతో పాటు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడం ద్వారానే పార్టీపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సమావేశంలో యూనిట్ ఇన్‌చార్జ్ మన్సూర్, చాంద్ భాషా, అస్లం రాయుడు, జమీల్, జమీర్, షాకీర్, కిరణ్ భాషా, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు జేఎస్ మన్సూర్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి పిల్లను కాపాడిన స్థానికులు,అటవీ అధికారులు

- సోమరవాండ్ల పల్లి వద్ద ఎలుగు బంటి పిల్ల లభ్యం



**కనగానపల్లి,జూన్03.అక్షర టైమ్స్:** కనగానపల్లి మండలం సోమరవాండ్ల పల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో సమీప అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఎలుగుబంటి పిల్ల అరుపులను గమనించిన స్థానికులు సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులకు అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు. నడవలేని స్థితిలో పడి ఉన్న ఎలుగుబంటి పిల్లని ఫారెస్ట్ అధికారులు తాళ్ల సహాయంతో బయటకు తీసారు. అనంతరం వైద్యం కోసం అధికారులు వాహనంలో పుట్టపర్తికి తరలించారు. అటవీ సమీపంలో పంట పొలాలు ఉన్న రైతులు క్రూర మృగాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఏవైనా అటవీ జంతువులు కనిపిస్తే ఆటవి అధికారులకు గానీ పోలీసులకు గాని సమాచారం అందించాలని తెలియజేశారు. ఎక్కడైనా అటవీ జంతువులు కనిపిస్తే వాటిని చంపరాదని అలా చేసినచో వారిపైన చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోబడతాయని అధికారులు రైతులకు వివరించారు సమాచారం అందించిన స్థానికులను అటవీశాఖ అధికారులు అభినందించారు

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా అపరిశుభ్రత ప్రాంతాలన్నిటిని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి





**గుంతకల్,జూన్03.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్ పట్టణం నందు ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా స్వయంగా మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలన్నింటినీ పరిశీలించి నిన్న రాత్రి కురిసిన వర్షాలు కారణంగా పట్టణంలో వీధుల్లో వార్డులో డ్రైనేజీ కాలవలు బ్లాక్ కావడం చెత్త చెదారం రోడ్లపై రావడం అవన్నీ ఉదయం ఆ ఏరియా ప్రాంతాలను వార్డులను శుభ్రంగా క్లీన్ చేయించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి తో పాటు హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ రాప్తాడు నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

- గౌరవ అధ్యక్షుడిగా బి.వెంకటేష్

- అధ్యక్షుడిగా పామాలా కొండప్ప, కార్యదర్శిగా గణేష్





**రాప్తాడు,జూన్03.అక్షర టైమ్స్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (రాప్తాడు నియోజకవర్గ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన నియోజకవర్గ మహాసభల్లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షఫీవుల్లా, రేపటి రామాంజనేయులు పాల్గొని మాట్లాడారు. పాత్రికేయుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. త్వరలోనే జర్నలిస్టుల పిల్లలకు నోటు పుస్తకాల పంపిణీ, ఉచిత కార్పొరేట్ విద్య అందేలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే దాతల సహకారంతో హెల్త్ స్కీమ్ ప్రీమియం చెల్లింపు, ఇళ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తామని, ఈ నెలలోనే జిల్లా మహాసభలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ మహాసభల్లో రాప్తాడు నియోజకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులుగా బి. వెంకటేష్,అధ్యక్షులుగా పి. కొండప్ప, ఉపాధ్యక్షులుగా నల్లప్ప, దస్తగిరి, ఎస్. మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. గణేష్, జాయింట్ సెక్రటరీలుగా టి.మురళి మోహన్, ఎం. అశోక్ కుమార్, కోశాధికారిగా రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా ఆర్. రామకృష్ణారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ (ఈసీ) సభ్యులుగా శివశంకర్, షామీర్, వీరాంజనేయులు, వెంకటేశులు, కాశీం వలి, ప్రజాపతి, భాస్కర్, బి. మురళిలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను జిల్లా నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు డాక్టర్ సూర్య, సుధాకర్, నగర నియోజకవర్గ కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన ఏజెన్సీ వంట మనుషులకు శిక్షణా తరగతులు

- ఎంఈఓ లు గోపాల్ నాయక్,రాజేశ్వరి దేవి



**ధర్మవరం,జూన్03.అక్షర టైమ్స్:** పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో పాటశాలలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీ వంట మనుషులకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాను ప్రకారం కుక్ అండ్ హెల్పర్ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో ధర్మారం మండలంలోని 101 పాఠశాల మధ్యాహ్నం భోజన ఏజెన్సీ వంట మనుషులకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పరిశు భ్రమైన వాతావరణం లో విద్యార్థిని విద్యార్థులు అందరికీ పౌష్టిక ఆహారం అందించాలని, పోషక ఆహారం అందని యెడల విద్యార్థులు ఏ విధంగా నష్టపోతున్నారు వివరించడం జరిగింది అని తెలిపారు. విద్యార్థులకు ప్రతి వారము మెనూ ప్రకారం భోజనం అందించాలని చిక్కీలు, కోడిగుడ్లు రాగి పాత్రలు జావా మొదలగు వాటిని సమయానికి అందించాలని ఏజెన్సీ దారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం కోసం ప్రభుత్వము చాలా ఖర్చు పెడుతున్నారని సమయానికి బిల్లులన్నీ ఏ నెల ఆ నెల వచ్చేటట్లు చూస్తున్నామని తెలియజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలోసి ఆర్ ఎం టి లు కంప్యూటర్ ఆపరేటర్ అంజనమ్మ, అకౌంటెంట్ శేఖర్, వరలక్ష్మి, లక్ష్మీనరసమ్మ, నిర్మల ,ఆనంద్, శివ మొదలగు వారు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశెనగ విత్తనకాయలు రిజిస్ట్రేషన్ చేసుకోండి

మండల వ్యవసాయ అధికారి ఎన్.ఎం.ముస్తఫా



**ధర్మవరం,జూన్03.అక్షర టైమ్స్:** సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల కొరకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి అని మండల వ్యవసాయ అధికారి ఎన్.ఎం. ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం మండలో వేరుశెనగ కాయలు కావాల్సిన రైతన్నలు మీ పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రశీలో ఆధార్, పట్టాదారు పాస్ బుక్ లతో రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా వారు తెలిపారు. ధర్మవరం మండలానికి కె-6 రకం 2023 క్వింటల్, కె-1812రకం-90 క్వింటల్,టిసిజి ఎస్+కా1694-1300క్వింటల్ కేటాయించడం జరిగింది అని తెలిపారు.సకాలంలో వర్షాలు పడినందున రైతున్నలు అందరు విత్తనం వేసుకోవాలి అని తెలియజేసారు.40 శాతము రాయితీ తో వేరుశెనగ విత్తన కాయలును ఒక్కో రైతుకు గరిష్టంగా 3 బ్యాగులు ( 90 కేజీ లు )ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తూ రాయితీ విత్తనాన్ని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.1బస్తా : పూర్తి ధర 3060/- (రూ. 1224 రాయితీ పోను మిగిలిన ధర. 1836 / రైతు వాటా )2బస్తాలు : పూర్తి ధర : 6120 ( రూ. 2448 రాయితీ పోను మిగిలిన రూ.3672/ రైతు వాటా )3 బస్తాలు : పూర్తి ధర : 9,180 (రూ. 3,672 రాయితీ పోను మిగిలిన రూ. 5,508/ రైతు వాటా ). కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతు సోదరులకు తెలియజేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజా సమస్యలపై మంత్రి సత్యకుమార్ తక్షణ స్పందన

- సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన - అధికారులకు కీలక సూచనలు

- ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు వేగవంతం చేయాలి

- ప్రజల కోసం నిరంతరం ఆలోచించే నాయకుడు మంత్రి సత్యకుమార్ యాదవ్

- సమస్య తెలిసిన క్షణాల్లోనే స్పందించే నాయకత్వం మంత్రి సత్యకుమార్‌ది: హరీష్ బాబు








**ధర్మవరం,జూన్03.అక్షర టైమ్స్:** ధర్మవరం పట్టణంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే వాటిపై ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలని తన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబును ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు సంబంధిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వ ఉండటాన్ని గమనించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలువలను విస్తరించి వర్షపు నీరు సాఫీగా వెళ్లే విధంగా వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. దీనిపై స్పందించిన అధికారులు సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం దిశగా వెంటనే కాలువల విస్తరణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ధర్మవరం మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు ఎల్-3 కాలనీ సమీపంలో ఉన్న రైల్వే అండర్‌పాస్‌లో భారీగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యతో చర్చించిన హరీష్ బాబు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం రెండు మోటార్ల సహాయంతో నీటిని బయటకు పంపించే ప్రక్రియ కొనసాగుతుండగా, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అమలు చేయాలని అధికారులకు సూచించారు. వర్షాల ప్రభావంతో జట్కా స్టాండ్ మరియు ఫ్రూట్స్ మార్కెట్ ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కూడా ఆయన పరిశీలించారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ద్వారా వెంటనే చెత్త తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు. అనంతరం సత్యసాయి నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న రోడ్లు మరియు కాలువల నిర్మాణ పనులను పరిశీలించిన హరీష్ బాబు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో పనులను పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రజలకు అవసరమైన సమయంలో వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కార చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, మునిసిపల్ కార్మికులు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు మేనిఫెస్టో దగ్ధం చేయండి : నైరుతిరెడ్డి






**పామిడి,జూన్03.అక్షర టైమ్స్:** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర శుక్రవారం 10 గంటలకు కోట బ్రహ్మోత్సవం యొక్క మేనిఫెస్టో బాండ్లను దగ్ధం చేసే కార్యక్రమంలో మండలంలోని వైసీపీకి చెందిన నాయకులు కార్యకర్తలు శ్రేణులు అభిమానులు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసినదిగా గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి కూతురు వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, జిల్లా కార్యదర్శి పెమ్మక చెన్నకేశవరెడ్డి పిలుపునిచ్చారు. గడిచిన రెండేళ్లలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలలో భాగంగా శుక్రవారం ఆయన మేనిఫెస్టోను,బాండ్లను దగ్ధం చేయుటకు ప్రతి ఒక్క వైసీపీ కుటుంబ సభ్యులు పాల్గొనాలని మరోసారి తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ కుందుర్పమ్మను దర్శించుకున్న టీడీపీ నేత ధర్మతేజ

- కుందుర్పమ్మ జాతరకు విచ్చేసిన ధర్మతేజకి ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు







**కళ్యాణదుర్గం,జూన్03.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రంలో ఐదేళ్ల తరువాత జరుగుతున్న శ్రీ కొల్లాపురమ్మ అమ్మవారి జాతరకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో టీడీపీ నాయకులు, గ్రామస్థుల ఆహ్వానం మేరకు విచ్చేసిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారికి ఘన స్వాగతం పలికారు.నేరుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలుస్వీకరించారు..అనంతరం టీడీపీ నాయకులు బూడిద మల్లికార్జున, సత్యనారాయణ, వైబీ ఓబయ్య, రామమూర్తి నాయుడు, బేల్దారి వెంకటేష్, అనిల్, రంగనాథ్, గోసి మర్రిస్వామి ఇల్లకు వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పలకరించి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు..ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీడీపీ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వేస్ట్ చెత్త, పదికరములు వేసి స్వచ్ఛ రథంలోని సరుకులను కొనండి : మునీంద్ర



**పామిడి,జూన్03.అక్షర టైమ్స్:** మండలంలోని దేవరపల్లి గ్రామంలో బుధవారం పంచాయతీ కార్యదర్శి మునీంద్ర గ్రామ సభను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ-రథం కార్యక్రమంలో భాగంగా దేవరపల్లిగ్రామంలో వేస్టు పరికరములు,చెత్త, ఇనుము, సిల్వరు, ప్లాస్టిక్ బాటిల్స్, బుక్కులు, పేపర్లు, అట్టలు, పనికిరాని వంట సామాగ్రి తదితర లాంటివి తమ ఇంటివద్దనే సంచుల్లో పెట్టుకొని,స్వచ్ఛరథం బండి వచ్చినప్పుడు వారికి ఇస్తే వాటికి బదులు స్వచ్ఛరతంలో ఉన్న కావలిసిన నిత్యావసర సరుకులు అందజేస్తారని, ప్రైవేటు వ్యక్తులకు అమ్మితే తీవ్రంగా నష్టపోతారని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం పలుచుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునీంద్ర, స్వచ్ఛరథం సిబ్బంది, సచివాలయంసిబ్బంది, క్లాప్ మిత్రలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్న 12చెరువులకు నీరివ్వండి సీఎం చంద్రబాబు తో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్,జూన్03.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను సచివాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి గుంతకల్ నియోజకవర్గంలో ఉన్న 12 చెరువులకు నీరు అందించాలని తద్వారా గుంతకల్ నియోజకవర్గం లో ఉన్న రైతన్నలకు అండగా నిలిచి పంటలు బాగా పండించడానికి సహాయ సహకారాలు అలాగే రైతులు సంతోషంగా ఉంటారని చెప్పారు రైతులు బాగుంటే అందరం బాగుంటాం అందుకని నీరు అందించాలని కోరిన గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కోరడం జరిగింది.అలాగే నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసి వినతి పత్రం అందించడం జరిగింది,,అనంతరం మహానాడు సందర్భంగా ఐదు లక్షల రూపాయలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన పథకంను ప్రైవేట్ సంస్థలకు అప్పగించవద్దు : సిపిఎం నాయకులు




**పామిడి,జూన్03.అక్షర టైమ్స్:** పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నం భోజన పథకంను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పామిడి మండలం సిపిఎం పార్టీ నాయకులు మండల విద్యాశాఖ అధికారి జయనాయక్ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ పథకం వల్ల రాష్ట్రంలో నిరక్షరాసిత పూర్తిగా తగ్గుముఖం పట్టిందని, అలాంటి పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే (డ్రాపోడ్స్)నిరక్షరాస్యత తిరిగి పెరిగే అవకాశం ఉందన్నారు. కావున డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని, స్మార్ట్ కిచెనల్ ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలన్నారు. దీనివల్ల వంట ఒకచోట చేసి ఇతర గ్రామాలకు సరఫరా చేస్తారని, దానివల్ల విద్యార్థులకు వేడివేడి భోజనం అందదని, అందులో పోషకాలు కోల్పోతాయన్నారు. 2019 నుంచి అతి తక్కువ వేతనంతో ఎక్కువ పనిభభారంతో వంట కార్మికులు పనిచేస్తూ జీవిస్తున్నారన్నారు.అలాగే ప్రతి విద్యార్థికి మెనూ చార్జీలు 20 రూపాయలు పెంచాలని, కార్మికులకు వేతనాలు పెంచి ప్రతి నెల 5వ తేదీ బిల్లులు వేతనాలు చెల్లించాలి, పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు, వంటగదులు,మంచినీటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీకి చెందిన నియోజకవర్గ ఇన్చార్జ్ గుంతకల్ శ్రీనివాసులు, మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్, అనిమిరెడ్డి, ముత్యాలు, ఓబులేసు, బాబా, నరసింహులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనిముట్లు పంపిణీ



**పెద్దవడుగూరు,జూన్03.అక్షర టైమ్స్:** ఉపాధి హామీ పనిముట్లు కూలీలకు అందజేస్తున్న పనిముట్లను కూలీలందరు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మండలంలోని అప్పేచెర్లలో జనసేన పార్టీ మండల కన్వీనర్ దూదువళి ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు గడ్డపార గంప పనిముట్లను పంపిణీ కార్యక్రమం ఎస్సై ఆంజనేయులు చేతులమీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం కూలీలకు వేతనాలతో జీవనం కష్టతరంగా మారుతున్నందున గంప, గడ్డపార అందజేయడం హర్షణీయమని వీటిని ప్రతి కూలీ వినియోగించుకుని కూలీపనుల్లో రాణించాలని చెప్పారు. ప్రస్తుతం ఇలా పనిచేసే పనిముట్లను అందజేయడం అరుదని దీని వల్ల మీరు కూలీపనుల వేతనం పెంచుకునేలా చేసుకోవాలన్నారు. అనంతరం వందమందికి కూలీలకు పనిముట్లను అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వోలు రామేశ్వరరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఉపాధిహామీ పథకం క్షేత్రస్థాయి సహాయకులు షాషావలి , సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదిత్య బిర్లా నుంచి సూపర్ టర్మ్ ప్లాన్.. అద్భుతమైన బెనిఫిట్స్..!

హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ఈ ప్లాన్.. భారతదేశపు విభిన్న ఆర్థిక సేవల దిగ్గజం ఆదిత్య బిర్లా క్యాపిటల్లో భాగమైన ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సరికొత్త ఏబీఎస్ఎల్ఐ సూపర్ టర్మ్ ప్లాన్‌ను ఆవిష్కరించింది. నిర్దిష్ట లక్ష్య ఆధారిత ఆర్థిక భద్రతను అందించడమే కాకుండా, అంతర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

**సూపర్ టర్మ్ ప్లాన్ అందించే మూడు రకాల కవరేజీ ఆప్షన్లు:** లెవెల్ కవర్ ఇది పాలసీ టర్మ్ అంతటా స్థిరంగా నిర్దిష్ట సమ్ అష్యూర్డ్‌ను అందిస్తుంది. పాలసీదారు మరణానంతరం ఈ మొత్తం ఒకేసారి, లేదా నెలవారీ ఆదాయం రూపంలో, లేదా ఈ రెండింటిని చెల్లిస్తుంది. పెరిగే కవరేజీ దీని ప్రకారం కాలక్రమేణా కవరేజీ పెరుగుతుంది. ఏటా సమ్ అష్యూర్డ్ 5 శాతం చొప్పున (సాధారణ వడ్డీ) పెరుగుతుంది. రిటర్న్ ఆఫ్ ప్రీమియంతో లెవెల్ కవర్: పాలసీ మెచ్యూర్ అయ్యేంత వరకు పాలసీదారు జీవించి ఉన్న పక్షంలో డెత్ బెనిఫిట్‌తో పాటు కట్టిన మొత్తం ప్రీమియంలు 100 శాతం వాపసు ఉంటుంది.

**ప్రయోజనాలు:** సమగ్ర ఆరోగ్య నిర్వహణ: పటిష్టమైన లైఫ్ ప్రొటెక్షన్‌తో పాటు పాలసీ టర్మ్ అంతటా హెల్త్ మేనేజ్‌మెంట్ సర్వీసులు అందించేలా ఈ ప్లాన్ రూపొందించింది. తద్వారా పాలసీదారులు తమ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పిస్తూనే, తమ ఆరోగ్యాన్ని కూడా పర్యవేక్షించుకుంటూ, సంరక్షించుకునేందుకు వీలవుతుంది.

**ఎన్‌హాన్స్‌డ్ లైఫ్ స్టేజ్ ప్రొటెక్షన్:** జీవితకాలంలో వివాహం, పిల్లలు పుట్టడం లేదా గృహ రుణం వంటి సందర్భాలను బట్టి సమ్




అష్యూర్డ్‌ను పెంచుకునేందుకు ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. ఈ ఆప్షన్‌ను ప్రారంభంలోనే ఎంచుకోవాలి. నిర్దేశిత అర్హతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

**తక్షణ క్లెయిమ్ చెల్లింపు:** సూపర్ టర్మ్ ప్లాన్ 'ఇన్‌స్టంట్ పేమెంట్ ఆన్ క్లెయిమ్ ఇంటిమేషన్' సదుపాయాన్ని అందిస్తుంది. దీని ద్వారా క్లెయిమ్ నమోదైన ఒక పని దినంలోగా నిర్దిష్ట మొత్తం చెల్లించబడుతుంది.

**డెత్ బెనిఫిట్స్:** పాలసీదారులు ప్రారంభంలోనే మూడు పే-అవుట్ ఆప్షన్లు అంటే ఏకమొత్తం, నెలవారీగా సమాన స్థాయిలో ఆదాయం, లేదా ఈ రెండింటి (ఇన్‌కం ప్లస్ లంప్సమ్)ను ఎంచుకోవచ్చు.

**వాయిదాలలో ప్రయోజనాలు:** అదనంగా స్టాజర్డ్ డెత్ బెనిఫిట్ ఆప్షన్‌తో నామినీ ఐదేళ్ల వ్యవధిలో బెనిఫిట్స్‌ను నెలవారీ వాయిదాల రూపంలో కూడా పొందవచ్చు.

**ఇన్‌కం బెనిఫిట్ కమ్యుటేషన్:** ఈ ప్లాన్‌లో కమ్యుటేషన్ ఆఫ్ ఇన్‌కం బెనిఫిట్ కూడా ఉంది. ఇన్‌కం బెనిఫిట్ అందుకునే వ్యవధిలో ఎప్పుడైనా సరే నెలవారీ ఆదాయ చెల్లింపులను ఏకమొత్తం కింద మార్చుకునేందుకు నామినీకి వెసులుబాటు ఉంటుంది. ఈ ప్లాన్ గురించి ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎండీ అండ్ సీఈవో మిస్టర్. కమలేష్ రావు మాట్లాడుతూ.. దీర్ఘకాలిక భద్రత, నిశ్చింతను కలిగించే బీమా పథకాలతో వ్యక్తులు, కుటుంబాలకు సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. సరళతరమైన కవరేజీ, పూర్తి స్థాయిలో హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు, క్రిటికల్ ఇల్‌నెస్, వైకల్యం సహా జీవితపు అనిశ్చితుల నుంచి కూడా భద్రతను అందించేలా సూపర్ టర్మ్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు.

# కోట్లాది మంది సభ్యులను హెచ్చరించిన ఈపీఎఫ్‌వో.. ఎందుకో తెలుసా




పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.. (ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) తన సభ్యులను థర్డ్ పార్టీ ఏజెంట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఖాతాకు సంబంధించిన చాలా ముఖ్యమైన, ప్రైవసీ సమాచారాన్ని మరే ఇతర వ్యక్తితోనూ పంచుకోవాల్సిన అవసరం లేదని సూచించింది. దీని వల్ల ఎలాంటి ప్రమాదం, మోసాన్ని నివారించవచ్చని తెలిపింది. తమ పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. లో వివిధ ప్రైవేట్, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు లేదా మాజీ ఉద్యోగులు 7 కోట్లకు పైగా సభ్యులు ఉన్నారు. ఈపీఎఫ్‌వో ప్రకటన ప్రకారం.. అనేక సైబర్ కేఫ్ ఆపరేటర్లు లేదా ఫిన్‌టెక్ కంపెనీలు అధికారికంగా పూర్తిగా ఉచిత సేవలకు సభ్యుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. చాలా సందర్భాలలో ఈ ఆపరేటర్లు ఆన్‌లైన్ ఫిర్యాదు ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగిస్తారు. దీనిని ఏ సభ్యుడు అయినా ఉచితంగా ఉపయోగించవచ్చు. ఈపీఎఫ్‌వో సంబంధిత సేవల కోసం థర్డ్ పార్టీ కంపెనీలు లేదా ఏజెంట్లను సందర్శించడం లేదా సంప్రదించకుండా సంబంధిత వారిని హెచ్చరిస్తున్నట్లు పేర్కొంది. ఎందుకంటే ఇది వారి ఆర్థిక డేటాను బహిరంగపరచవచ్చు. అలాగే, సంస్థలకు అధికారం ఇవ్వదు. క్లెయిమ్ దాఖలు, బదిలీలు, కేవైసీ అప్‌డేట్, ఫిర్యాదుల ప్రక్రియతో సహా అన్ని ఈపీఎఫ్‌వో సేవలు పూర్తిగా ఉచితం. సులభంగా అందుబాటులో ఉండే ఈ సేవల కోసం థర్డ్‌పార్టీ ఏజెంట్లకు లేదా సైబర్ కేఫ్‌లకు ఎటువంటి రుసుము చెల్లించవద్దని సభ్యులను ఈపీఎఫ్‌వో కోరింది. సహాయం కోసం, సభ్యులు అధికారిక వెబ్‌సైట్ లో జాబితా చేయబడిన ప్రాంతీయ కార్యాలయాలలో ఈపీఎఫ్‌వో హెల్ప్‌లైన్‌లు లేదా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లను లను కూడా సంప్రదించవచ్చని తెలిపింది. కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం.. బలమైన ఫిర్యాదు, పర్యవేక్షణ, పరిష్కార వ్యవస్థను కలిగి ఉంది. దీనిలో సభ్యుల ఫిర్యాదులను (సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) లేదా (గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసి, వాటిని సకాలంలో పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలోలో మొత్తం 16,01,202 ఫిర్యాదులు మరియు లో 1,74,328 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో 98 శాతం ఫిర్యాదులను కాలపరిమితిలోపు పరిష్కరించారు.

# కేంద్రం కీలక నిర్ణయం.. కొత్త ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు

దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. వేడి ప్రాంతాలలో.. ఎయిర్ కండిషనర్లు చాలా విద్యుత్తును వినియోగిస్తాయి. వేడి ప్రాంతాలలో ప్రజలు తమని 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు సెట్ చేసుకోవచ్చు. చల్లని ప్రాంతాలలో ప్రజలు తమ ని 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువకు సెట్ చేసుకోవచ్చు. దీనివల్ల విద్యుత్ ఆదా అవుతుంది. సాధారణంగా 23-24 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఒక వ్యక్తికి అనుకూలంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎయిర్ కండిషనింగ్ నిబంధనలను రూపొందించాలని యోచిస్తోంది. దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. అంటే నుండి కనిష్ట ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెల్సియస్, గరిష్ట ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్. మీరు 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతను పొందలేరు. అదేవిధంగా మీరు 28 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతను పెంచలేరు. కేంద్ర ప్రభుత్వం అలాంటి నియమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

**కొన్ని దేశాలు ఇలాంటి నియమాలు:** అమెరికా, స్పెయిన్, జపాన్, సింగపూర్, ఆస్ట్రేలియా మొదలైన కొన్ని దేశాలలో ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు అమలులో ఉన్నాయి. జపాన్‌లో ప్రభుత్వ భవనాలు 28 డిగ్రీల సెల్సియస్‌గా ప్రమాణీకరించారు. అమెరికాలో



ఇళ్లలో ఏసీ ఉష్ణోగ్రతలను 26 డిగ్రీల సెల్సియస్‌గా సెట్ చేయాలని సిఫార్సు చేయబడింది. అయితే ఇది తప్పనిసరి కాదు. సింగపూర్, ఆస్ట్రేలియాలలో ఏసీని 24 నుండి 26 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలని మార్గదర్శకం. స్పెయిన్‌లో కొంత ఆసక్తికరమైన నియమం ఉంది. ఇక్కడ వేసవిలో ఏసీ ఉష్ణోగ్రతను 27 డిగ్రీల కంటే తక్కువగా సెట్ చేయకూడదు. శీతాకాలంలో ఏసీ ఉష్ణోగ్రత 19 డిగ్రీల కంటే ఎక్కువగా ఉండకూడదు.

**ఎంత విద్యుత్తు ఆదా అవుతుంది?**

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రకారం.. ఏసీ ఉష్ణోగ్రతను 20-24 డిగ్రీల సెల్సియస్‌కు సెట్ చేయడం వల్ల 26 శాతం విద్యుత్ ఆదా చేయవచ్చు. ఉష్ణోగ్రత పెరిగిన ప్రతి డిగ్రీకి విద్యుత్ పొదుపు 6 శాతం పెరుగుతుందని చెబుతున్నారు.

# ప్రణాళికతో మెరుగదల సాధ్యం.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడం చాలా సింపుల్

ఆర్థిక నిర్ణయాలు చిన్నవైనా, పెద్దవైనా తరచూ ఒక కీలకమైన అంశం మీద ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. అయితే బ్యాంకులు ఇటీవల క్రెడిట్ స్కోర్ ఆధారంగా రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రెడిట్ స్కోర్ మెరుగుదల నిపుణులు చెప్పే టిప్స్‌ను ఓ సారి తెలుసుకుందాం. ఒక వ్యక్తి డబ్బు నిర్వహణ, క్రెడిట్ నిర్వహణ, ఖర్చు తనిఖీ వంటి అంశాలపై ఆధారపడి క్రెడిట్ స్కోర్ ఉంటుంది. అయితే క్రెడిట్ స్కోర్‌పై ప్రజలకు అవగాహన పెరుగుతున్నా కొన్ని తప్పుల వల్ల స్కోర్ గణనీయంగా పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్ స్కోరు అనేది కేవలం ఒక సంఖ్య కాదని, రుణగ్రహీత క్రెడిట్ ప్రవర్తన, తిరిగి చెల్లించే అలవాట్లతో పాటు మొత్తం ఆర్థిక విశ్వసనీయతను సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు ఆర్థిక విశ్వసనీయతకు ఒక స్నాప్‌షాట్‌ను అందిస్తున్నప్పటికీ అవి మీరు ఆర్థికంగా అప్రమత్తంగా ఉండటానికి, మీ స్టేటస్ గురించి తెలుసుకోవడంలో సహాయపడే సాధనంగా కూడా పనిచేస్తాయి. క్రెడిట్ విలువను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం ప్రారంభం మాత్రమే, ఆ జ్ఞానం రోజువారీ ఆర్థిక నిర్ణయాలలో ఎలా వర్తింపజేయాలనే విషయం చాలా మందికి తెలియదు. కొత్త క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను అంచనా వేయడం, రుణం కోసం ప్రణాళిక వేయడం లేదా నెలవారీ ఖర్చులను నిర్వహించడం వంటి వాటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. బలమైన క్రెడిట్ ప్రొఫైల్, ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్ స్థిరమైన క్రెడిట్ క్రమశిక్షణ ద్వారా నిర్మితమవుతాయి. సకాలంలో, పూర్తిగా బకాయిలను చెల్లించడం అనేది ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించాలని సూచిస్తున్నారు. అలాగే సకాలంలో చెల్లింపులు రుణదాతలకు విశ్వసనీయతను సూచిస్తాయి. భవిష్యత్తులో మెరుగైన క్రెడిట్ సౌకర్యాలకు మార్గం సుగమం చేస్తాయి.




క్రెడిట్ స్కోర్ ఎడ్యుకేషన్ కూడా చురుకైన క్రెడిట్ నిర్వహణను ప్రోత్సహిస్తుంది. క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా వ్యత్యాసాలను గుర్తించవచ్చు. అలాగే వారి పురోగతిని ట్రాక్ చేయవచ్చు. దేశవ్యాప్తంగా క్రెడిట్ యాక్సెస్ విస్తరిస్తున్నందున ఆర్థిక అవగాహనను బలోపేతం చేయడానికి సంబంధించిన ప్రాముఖ్యత కూడా పెరుగుతుంది. దీనికి ప్రతిస్పందనగా, క్రెడిట్ బ్యూరోలు, రుణదాతలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఆర్థిక సమాచారాన్ని సరళీకృతం చేయడానికి, బాధ్యతాయుతమైన రుణాలను ప్రోత్సహించడానికి మరియు క్రెడిట్ నివేదికలను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నాయి.

## సిమెంట్ గిరాకీ తగ్గొచ్చు..
# డిమాండ్‌పై వర్షాల ప్రభావం



రుతుపవనాల కదలికలతో ఈసారి వర్షాకాలం ముందుగానే రావడం వల్ల మార్కెట్‌లో సిమెంట్ గిరాకీ ప్రభావితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇండియా రేటింగ్స్ చెప్తున్నది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) సిమెంట్ డిమాండ్ దాదాపు 75 శాతానికి పరిమితమైందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023-24) ఇది 77 శాతంగా ఉన్నదని గుర్తుచేస్తున్నది. ఈ క్రమంలో వర్షాల ప్రభావంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) కూడా సిమెంట్ గిరాకీ సన్నగిల్లే వీలుందని అంటున్నది.

**అధిక సరఫరాతో..**

మార్కెట్‌లోకి డిమాండ్‌కు మించి సిమెంట్ సరఫరా కావడంతో దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో సిమెంట్ ధరలు కొంతమేర పడిపోయినట్టు వ్యాపార, పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. తూర్పు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నట్టు తేలింది. సహజంగానే వర్షాలు పడితే నిర్మాణ పనులు ఆగిపోతాయి. ఇండ్లు, ఇతర ప్రాజెక్టులు నిలిచిపోతాయి. దీంతో వర్షాకాలంలో ఎప్పుడైనా సిమెంట్‌కు గిరాకీ తక్కువే. అయితే ఈ ఏడాది వర్షాకాలం ముందుగానే వచ్చింది. మే నెలలోనే చాలాచోట్ల వర్షాలు విస్తారంగా పడటం మొదలైంది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో అమ్మకాలు తగ్గిపోయాయి. దీనికితోడు కంపెనీలు ఉత్పత్తిని పెద్ద ఎత్తున మార్కెట్‌లోకి తీసుకురావడంతో రేట్లు కూడా పడిపోయినట్టు చెప్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో 5 నుంచి 6 శాతానికే వృద్ధిరేటు పరిమితమైంది. 2020-21 కరోనా సమయంలో తర్వాత ఈ స్థాయి వృద్ధి కనిపించడం ఇదే.

# వైసిపి ఎంపీటీసీ మృతిపట్ల దిగ్భ్రాంతి చెందినమంజునాథరెడ్డి

- వైసీపీలో చురుకైన కార్యకర్తను కోల్పోయాం





**పామిడి,జూన్03.అక్షర టైమ్స్:** మండల పరిధిలోని పాలెం తాండా ఎంపీటీసీ నీలాబాయి (34)గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున మరణించారు.విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి అల్లుడు మంజునాథరెడ్డి ఆమె స్వగ్రామం కొనేపల్లితాండ లోని స్వగృహంకు వెళ్లి ఎంపీటీసీ నీలాబాయి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ నీలాబాయి మరణించడం చాలా బాధాకరమని,ఆమె మరణంతో వైసిపి పార్టీకి ఎంతో తీరని లోటని, ఎల్లప్పుడూ ఆమె కుటుంబ సభ్యులకు వైయస్సార్ పార్టీ అండగా ఉంటుందని ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లాకార్యదర్శి చెన్నకేశవరెడ్డి, రూరల్ కన్వీనర్ రామకృష నాయక్, పట్టణం కన్వీనర్ ఈశ్వరరెడ్డి, కత్రిమల సర్పంచ్ చంద్రశేఖరరెడ్డి, పాలెం తండా సర్పంచ్ వెంకటేష్ నాయక్, నీలూరి సర్పంచ్ రమణారెడ్డి , కత్రిమల వైసిపి సీనియర్ నాయకులు రమణారెడ్డి, మాజీ సర్పంచులు సుధాకర్, రమేష్,ఈబూది కాసిం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో గొర్రెల కాపరి మృతి

- అనాథలైన భార్య, ఇద్దరు ఆడపిల్లలు,ఒక కుమారుడు



**బుక్కరాయసముద్రం,జూన్03.అక్షర టైమ్స్:** బుక్కరాయసముద్రం మండల పరిధి భద్రంపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి వెంకటరాముడు కుమారుడు చెరుకూరి బాలకృష్ణ (40) బుధవారం వడదెబ్బతో మృతి చెందాడు. రోజువారిగా బుధవారం గొర్రెలు మేపడానికి గ్రామ సమీపాన ఒక తోటలోకి వెళ్ళాడు. మధ్యాహ్నం తీవ్ర ఎండవేడికి తట్టుకోలేక నీళ్లు తాగాడు. తాగిన వెంటనే చాతిలో నొప్పి అంటూ కుప్పకూలాడు. గమనించిన తోటి వారు ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో చనిపోయినట్లు బంధువులు పేర్కొన్నారు. కొన్ని నెలల కిందట గొర్రెల కోసం అప్పు చేశాడని, కుటుంబ యజమాని చనిపోవడంతో భార్య ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు అనాథలయ్యారని, ప్రభుత్వం కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు కోరుతున్నారు.

## మహిళలకు విశ్రాంత హెచఎం అనురాధ స్ఫూర్తిదాయకం



**అనంతపురం,జూన్03.అక్షర టైమ్స్:** నేటి సమాజంలో ఎంతో మంది మహిళలకు విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు అనురాధ స్ఫూర్తిదాయకమని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అన్నారు. అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని సర్వేపల్లి నగరపాలక మోడల్ ప్రాథమిక పాఠశాలలో పిఎస్ హెచఎంగా పనిచేస్తున్న కే. అనురాధ.. గత నెల 31వ తేదీన పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా అనంతపురంలోని మొదటి రోడ్డులో ఉన్న దేవాంగ భవన్ లో ఎస్టీయ నాయకులు పని భూషణ్ అధ్యక్షతన అనురాధకు బుధవారం సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి డీఈఓ శ్రీనివాసరావుతో పాటు ఎస్టీయ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీలూరు రమణారెడ్డి, రామాంజనేయులు నేతాజీ ఉన్నత పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు డిపిఎస్ ప్రకాష్‌రావు, నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ నిర్మలమురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. అనురాధ సేవలు మరువలేనివని, నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సంస్థ స్థాపించినప్పటి నుంచి గత 9 సంవత్సరాలుగా సంస్థకు తనవంతు బాధ్యతగా సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు ధైర్యాన్నిచ్చే సందేశాలు ఎన్నో చెప్పారన్నారు. అనురాధ ఏ పాఠశాలలో ఉన్న ఆ విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని, వారికి చక్కటి విద్య బోధనతోపాటు ఎన్నో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారన్నారు. సమయాన్ని వృధా చేయకుండా ఏ సమయానికి నిర్ణయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలనేది.. ఆమె ప్రధాన ఉద్దేశం అన్నారు. విద్యార్థుల అంశాలలో అమ్మగా పిల్లలను అర్థం చేసుకొని వారికి విద్యా బోధనలు బోధించగలిగిన ఆదర్శప్రాయణి అనురాధ అని గుర్తు చేశారు. అనురాధకు భగవంతుడు ఆయురారోగ్యాలు సిరి సంపదలు కలిగేలా ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు రాజశేఖర్, మురళీకృష్ణ, మల్లికార్జున, విరుపాక్షగౌడ్, జనార్ధన, రాజన్న, ప్రభాకర్, ఆర్కే నాయుడు, ఏపీటీఎఫ్ నాయకులు ఓబులేసు టిఎన్ యూఎస్ నాయకులు నాగభూషణం నాయుడు, ఏపీటీఎఫ్ నారాయణ నాయక్, గంగాధర్ ఇతర సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం అందరూ కలిసి అనురాధ దంపతులను ఘనంగా సన్మానించారు.